KNIGHTON NORMAL SCHOOL

ADDRESS | 45 Knighton Road, Hamilton, 3216
PHONE | (07) 856 5399
WEBSITE | www.kns.ac.nz
PRINCIPAL | Andrew Campbell PGDip. Org. Behaviour, B.Ed., Dip.T.

ప్రియమైన తల్లిదండ్రులు/సంరక్షకులు,

నైట్టన్ నార్మల్ స్కూల్ (KNS) ప్రోగ్రామ్‌లలో భాగంగా, మరియు గత రెండు KNS లెర్నింగ్ కమ్యూనిటీ హబ్‌ల విజయాన్ని పురస్కరించుకుని, మా పాఠశాల 2026 లెర్నింగ్ కమ్యూనిటీ హబ్ (LCH)ని అందించడానికి ఉత్సాహంగా ఉంది.

లెర్నింగ్ కమ్యూనిటీ హబ్ యొక్క ఉద్దేశ్యం- న్యూజిలాండ్ మరియు నైట్టన్ నార్మల్ స్కూల్ లో కొత్త తల్లిదండ్రుల కోసం, విభిన్న సాంస్కృతిక నేపథ్యాల నుండి వచ్చిన తల్లిదండ్రులు/కుటుంబాలతో సంబంధాన్ని బలోపేతం చేయడం మరియు నైట్టన్ నార్మల్ స్కూల్ లో న్యూజిలాండ్ విద్య, బోధన మరియు అభ్యాసం గురించి మీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం.

ఏప్రిల్ 24 నుండి ప్రారంభమయ్యే టర్మ్ 2 లో ఈ కార్యక్రమం ఉంటుంది. నైట్టన్ నార్మల్ స్కూల్ లో వచ్చిన కొత్త తల్లిదండ్రులు మరియు పిల్లలకు సంబంధించిన అంశాల గురించి మేము అనధికారిక చర్చలను చేస్తాము.

లెర్నింగ్ కమ్యూనిటీ హబ్ కార్యక్రమం కనీసం 10 సమావేశములను కలిగి ఉంటుంది.ప్రతి సమావేశము శుక్రవారాల్లో ఉదయం 9:00 నుండి 10:50 వరకు సుమారు రెండు గంటల పాటు నడుస్తుంది. తేలికపాటి ఫలహారాలు [అల్పాహారం] కూడా అందించబడతాయి.

అనేక రకాల భాషలు మరియు సంస్కృతుల కోసం అనువాదకులు [ట్రాన్స్లేటర్ లు]/వ్యాఖ్యాతలు అందుబాటులో ఉంటారు.

మేము మీకు స్వాగతం పలకడానికి ఎదురుచూస్తున్నాము!

దయతో,
డయాన్ కూపర్,
ELL విభాగం అధిపతి.
లెర్నింగ్ కమ్యూనిటీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్.